# ఇద్దరు పిల్లలు

రచన: ఘుట్టి కృష్ణమూర్తి



పెళ్ళాం పోయేటప్పుడు, తనకీ ఇద్దరిపిల్లల్నీ, అంటగట్టిపోయింది. పెద్దతనంలో సంతానం. పగలల్లా రెక్కలుముక్కలు చేసుగున్నా కడుపునిండా కూడు దొరకదు. రోజూ కూలికి వెళ్ళడానికికూడ వీలులేదు ఇంటిదగ్గర పిల్లలికి వేరుదిక్కెవరూ, లేరు, వాళ్ళని కూడ వెంటవేసుగుని, వీలుగానున్నప్పుడు కూలికీ నాలికీ తిరగడం, లేకపోతే, వాళ్ళని కనిపెట్టుగుని అక్కడే కూర్చుండడం.

తల్లిలేని ఆ పిల్లలిద్దరూ, అయ్యనొదిలిపెట్టి, కాసేపైనావుండేవాళ్ళు కారు. వాళ్ళని సమదాయించుగోలేక ఇదైపోతున్నాడు.

కొంపాగోడీ ఏమీలేదు. అప్పటినుంచి అక్కడక్కడా తలదాచుకొంటూండేవాళ్ళు. ఇప్పుడా సత్రం అరుగుమీదనే, గోనిగుడ్డ అడ్డంపెట్టుగుని, ఎండకెండుతూ వానకితడుస్తూ, పడున్నారు.

చలికాలం వచ్చినదగ్గరనుంచీ, అక్కడవుండడం మరీకష్టంగావుంది. పగలల్లా ఎలాతిరిగినా ప్రొద్దుకూకేసరికి ప్రాణాలు పీక్కుతినే చలి. గుడ్డాగోచా ఏమున్నానా. ఆ గోనిగుడ్డ కప్పుగుని, ఆపిల్లలిద్దర్నీ డొక్కలో పెట్టుగుని, పడుకుంటాడు.

ఒకనాడు సుశీల మాదాక్కవళంవేస్తూ అడిగింది. “ఏంరా అబ్బీ మాయింటికెపుడొచ్చినా వట్టిబుట్టతోనే వస్తూంటావ్. ఇంకెవరూ పెట్టరా, లేకపోతే ఇక్కడికేసరాసరి వస్తూంటావా” అని.

మారోజువు. నోముద్దేతుండావుతల్లీ. ఆకడనున్నతల్లి వోముద్దేస్తంది. ఇంకేరు ఎయ్యారుతల్లీ...

ఐతే నీకుదొరకని రోజున మరోముద్ద పట్టుగడుతూంటేం? సిత్తంతల్లీ.

ఆనాటినుంచీ సుశీల వాడికన్నం పెడుతున్నది. తల్లిలేని అల్లాటి పిల్లల్ని చూస్తే ఆవిడ మనస్సులో జాలి కలిగింది.

ఎక్కడా దొరకనిరోజున మరోముద్ద అన్నం పట్టుగడుతూండేవాడు. చల్లనితల్లి కడుపునిండా పెడుతోంది అనుకుంటూండేవాడు.

వాడు రానిరోజున, యెందుకురాలేదోనని సుశీల విచారిస్తూండేదికూడా.

ఇప్పుడు ఆబిచ్చగాడు రావడంలేదు. సరిగా మనం అన్నానికి కూచోబోయేవేళ్ళ, వాకిట్లో వాడు పిలిచేవేళాను...వాడిపడిసంగతి కాస్తకనుక్కోండి బజారు పోతూంటే ఆసత్రం అరుగుమీదనే వాడుంటాడుకావున్ను చెబుతూండేవాడు. ఒకనాడు రాత్రి భర్తతో అన్నది సుశీల.

ఆ...ఇదంతా నీ వెర్రి కాకపోతే ఏమిటి? ఏదో వస్తుంటాడు పోతూంటాడు యివ్వాళ మనింటిగొస్తే రేపే మరొకరింటికి పోతాడు వాడికిదేఖాయమా ఏమిటి? అన్నాడాయన కాస్త యిదిగా...

అయ్యో...అట్టాకాదండీ వాడికి యింకోళ్లెవరూ పెట్టరుట పాపం. సరిగా యిక్కడికి రావాలనే వస్తూంటాడు. కాస్త అన్నంముద్దవేస్తే కళ్లనద్దుకుని, తీసుకుపోతాడు. రేపు తప్పకుండా కనుక్కుంటాను కాదూ?

* * *

“..................”

మధ్యాహ్నం సుశీల మొగుడు బజారునుంచి యింటికొచ్చాడు. ఏమండీ కనుక్కున్నారా వాడి సంగతేమన్నా? బజారునుంచి వస్తూ చూశాను... ఒక ముసలివాడు చచ్చిపోయినాట్ట. కూలీనాలీ చేసుకుని బ్రతుకుతూండేవాడుట. ఆపిల్లలికి తల్లి లేదుట.

అయ్యో... వాడేనండి పాపం. చచ్చిపోయి వాడు కావున్ను ముసిలివాడు. అట్లాగే మాదాకవళమంటూ వస్తూండేవాడు. ఆ పిల్లలిద్దరూ ఏమౌతారో పాపం... ఒక ఇంటిమనిషి పోయినట్లు సుశీల ఎంతో ఇదైంది మనస్సులో...

* * *

మాదాకవళం తల్లీ...

ఎవరో పిలుస్తున్నారు వీధిలో...

ఈ కేక యెవరిది?

ఎవరో పిల్లలు వేసే కేక.

సుశీల గబగబా గడపలోకొచ్చి పిలిచింది.

ఒరే మాదాకవళం.

అమ్మా!

వాళ్ళిద్దరూ గడప దగ్గర కొచ్చారు. దీపం తీసుకొచ్చి చూపింది సుశీల.

ఒకడు గోచీమాత్రం పెట్టుకున్నాడు. ఇంకొకడు అదీ లేక నుంచున్నాడు.

ఒకడికి ఏడెనిమిదేళ్ళుంటాయ్. ఇంకొకడికి పదేళ్లుంటాయ్. పెద్దవాడు మాత్రం ఒక చిన్నబట్ట చంక పెట్టుకు నుంచున్నాడు. చిన్నవాడు చలికి రెండు చేతులూ ముడుచుకు నుంచున్నాడు...

సుశీలకి జాలేసింది.


వాడినడిగి మెల్లిగా సంగతంతా తెలుసుకుంది.

పాపం అనుకున్నదే మనస్సులో...

ఒరే మీ అయ్య, బ్రతికున్నప్పుడు, ఎక్కువగా మాయింటికే వస్తూండేవాడు. ఇప్పుడు మీ రెక్కడుంటున్నారురా?

అక్కడ సత్రం అరుగుమీద పడుకుంటుండామమ్మా. అక్కడెవుళ్ళో వుండారు. మమ్మల్ని మాదాకవళానికి పంపుతుండారు. అన్నమెత్తిగ్తే, మాకెట్టి, ఆళ్లుగూడ తింటూంటారు.

వాడామాటలు చెబుతుంటే సుశీలకి కళ్ళు చెమ్మగిలినాయ్ పిచ్చివెధవలు. వాళ్ళియ్యాడుకి వాళ్ళు మాదాకవళం అడుక్కోవడమూను, అక్కడ పెట్టుకు తినడమూను.



మా అరుగుమీదకొచ్చి పడుకోండిరా......

ఆ అరుగుమీద పడుకుంటే ఏంగాను పిచ్చి వెధవల్లార మా అరుగుమీదికొచ్చి పడుకొండిరా.

అమ్మా. వత్తామమ్మా...

ఆరాత్రివాళ్లకి ఏవోరెండు పాతగుడ్డలు చింపి యిచ్చింది, ఒకటి పక్క వేసుగున్నారు. ఇంకొకటి కప్పుగుని అరుగుమీద పడుకున్నారు.

*　　*　　*

అప్పటినుంచీ ఇద్దరూ సుశీలగారింట్లోనే పెరుగుతున్నారు. కన్నబిడ్డలాగ ఎంతో ప్రేమతో చూస్తుంది. కడుపున పుట్టిన బిడ్డలు లేకపోయినా, భగవంతుడు తనకీ యిద్దరినీ పెంచుగోమని ఇచ్చాడు అనుకుంది.

దారే పోయేవాళ్ళని తనెంతో ఇదిగా పిలిచింది. ఇప్పుడు వాళ్ళని పెంచి పెద్దవాళ్లనిచెయ్యడం, వాళ్ళకోదారి చూపించడం, ఈ భారమంతా తన మీదనే ఉన్నదనుకుంది...కన్నదన్నమాటేగాని తల్లి మొహంకూడ వాళ్ళు సరిగాయెరుగరు...

తల్లిచేతుల్లో ముద్దుగా పెరిగేభాగ్యం అప్పట్లో వాళ్ళకి లేకపోయింది.

ఆకలి ఆకలి అని అస్తమానమూ అంటూండే వాళ్ళు. కన్నతల్లయితే కడుపులో కూడన్నాతీసి పెట్టి బిడ్డల్ని పోషించుకునేది.

ఇపుడు వాళ్ళకి అమ్మాఅనుకునే వాళ్లెవరూ లేరు. వేళకి అన్నంపెట్టి దగ్గరతీసిందే అమ్మ అనుకున్నారు. తననే అమ్మా, అమ్మా అంటూ కొంగు పట్టుగుని, వెంటవెంటనే తిరుగుతూంటారు.

తనని అమ్మా అని పిలుస్తుంటే యేదో గొప్పదనం ఆపాదించినట్లుండేది.

వాళ్ళకి అమ్మ కాగలగడం, తనకొక భాగ్యం అనుకునేది.

తనలో ఒకవిధమైన వాత్సల్యభావం వుదయించింది. భేదబుద్ధిని మరిపింపజేసింది.

వాళ్లెవర్లో తనకవసరములేదు. వాళ్లు అమ్మా అనే పిలుపులో అన్నీ మరిచిపోయింది. తను అమ్మ వాళ్లు బిడ్డలు.

ఎక్కడికివెళ్ళినా వెంటవెంటనే వస్తూంటూరు సుశీలమ్మగారి కవలపిల్లలు అంటూండేవాళ్లు. అంతాను. నవ్వుకుంటూండేవాళ్ళు.

వాళ్ళని జాలిగా చూస్తుండేవాళ్లు.

*　　*　　*

తను అమ్మ యెప్పుడైందో వాళ్లబాధ్యత అంతా తనమీదపడింది. శక్తివున్నంతవరకు వాళ్లని చదివించి, ఏదో వొకదారిచెయ్యాలి అనుకుంది.

చదువుకునే యీడు. కాస్త బడిలోకి పంపండి అన్నారంతాను.

ఇంటిదగ్గర తనూ భర్తాకూడ చెబుతూండే వాళ్లు. వేళకి అన్నంతినడం చదువుకోవడంతప్ప వాళ్ళకి యింకోపనిలేదు.

వీళ్ళ భవిష్యత్తు యెలావుందో అని మాటి మాటికీ అనుకుంటూండేది సుశీల.

తనదగ్గర యింతవరకూ పెరిగారు. చదువూ సంధ్యా యేదో దారినపడ్డారు. వీళ్ళనెలాగైనా పైకి తీసుగువచ్చి దారిచూపించాలి అనుకుంది.

తనచేతిమీదుగా వాళ్లు అంతవాళ్లయితే, ఆ సంతోషమంతా తనకిగాక యింకెవరికి?

*　　*　　*

మెరికల్లా చదువుకుంటున్నారు యిద్దరుకూడా యిప్పటికి మూడుఫారాలు చదివారు.

హైస్కూల్లో ప్రవేశపెట్టారు. ప్రొద్దునవెళ్లేటప్పుడే టిఫెన్‌లో అన్నంపెట్టియిచ్చేది. మధ్యాహ్నం ఏచెట్టుక్రిందనో పెట్టుగుని తినేవాళ్ళు.

ఆతల్లి ఏం పెడుతున్నదో ఏం తింటున్నారో యిక్కడికివచ్చిన దగ్గరనుంచీ సుశీల చల్లనిచెయ్యి వాళ్ళని యింతవరకు తీసుగువచ్చింది.

అవిడపెట్టేది అమృతమైంది. రాబోయే జీవితానికి పునాదిని నిర్మించింది.

మీరుకూడ ప్రపంచంలో మనుషులుగా బ్రతకండి అని హెచ్చరించింది. వాళ్ళలో విజ్ఞానదీపికలను వెలిగించింది.

విదవఫారంలోనికి వచ్చారు.

వాళ్ళచదువేమిటో వాళ్ళేమిటో యెన్నడూ పలకలేదు. ఇంటికొచ్చి చిక్కమొగం వేసుకొని కూచున్నారు అన్నానికికూడ రారు.

ఎందుకనో అనుకుని సుశీల చాల గాబరా పడింది. ఏంరా నాయనా అన్నానికి రారేం?

ఎంతో ఆదుర్దాగా అడిగింది.

ఇద్దరూ ఏమీమాట్లాడరు ఒకళ్ళ కొకళ్ళు మొహామొహాలకేసి చూసుకుంటూరు. కళ్ళనీళ్ళపర్యంతమూ అయింది.

ఎందుకనో తనేమన్నా అన్నానేమో అనుకుంది. మాట్లాడరేంరా నాయనా, అమ్మేమన్నా అన్నానా?

అదికాదమ్మా మేము హైస్కూలుకి వెళ్ళడం మొదలుపెట్టిన తరువాత యింతవరకూ యెవళ్ళచేతనూ, ఏమాట అనిపించుకోలేదు.

మిమ్మల్ని యెవరేమన్నారు? సుశీల ఆదుర్దాగా అడిగింది.

శేషయ్యగారు చాల డబ్బు గలవారట. ఆయనకొడుకు మాస్కూల్లోనే చదువుతున్నాడు. అతనివెంట ఎంతోమంది స్నేహితులు వస్తూంటారు సైకిళ్ళు వేసుకుని. ఇప్పటికి మూడేళ్ళబట్టి ఫిఫ్తుఫారం చదువుతున్నాడట.

మధ్యాహ్నం క్లాసులో ఏదో మాష్టరు అడిగితే తెల్లమొహం వేశాడు.

మాయిద్దరినీ వేలితో చూపించి వీళ్ళచేత చెప్పిస్తానుచూడు అని మమ్మల్ని అడిగారు మాష్టరు. ఆ విషయం మేము చాలతేలిగ్గా చెప్పేశాము.

అప్పుడే మావంక కొరకొర చూస్తూ లేచిపోయినాడు. క్లాసులోంచి బయటికొచ్చేసరికి నలుగురు పోగై గేట్లదగ్గర చేరారు.

"ఈ ముష్టిముండా కొడుకులకి ఇంత తెలివి తేటలా?" అని మమ్మల్ని ఏమో ఏమో మాటలనడం మొదలుపెట్టారు. దారేవస్తుంటే సైకిళ్ళమీదపోతూ కేకలువేయడం మా మనస్సుకెంతో కష్టంకలిగిందా మాట...

సుశీల విన్నది. మొదటినించీ తనుపెంచి పెద్దవాళ్ళనిచేసింది. ఇపుడు ముష్టిముండావాళ్లు అని వాళ్లనంటే తనకికూడ కష్టంగాతోచింది. తనబిడ్డల్ని



కథ: మాతృ ప్రేమ...రచన: ఇద్దరు పిల్లలు.

ఇంతమాట అనడమా అనుకుంటే వాళ్లు ముష్టివాళ్లెందుకవుతారు? ఎప్పుడో ఐతే ఇపుడు వాళ్లకుకూడ ఒకళ్ల బిడ్డలే అందరిలాగానే చదువుకుంటున్నారు.

వాళ్ళమనస్సులో కలిగిన కష్టాన్ని పోగొట్టాలి అనుకుంది. పిచ్చివాళ్లల్లార ఇంతమాత్రానికేనా వాళ్లేమనుకుంటే మీకేమి చక్కగా తెలివితేటల్తో చదువుకుని పైకిరావాలి. వాళ్లకి డబ్బుంటే మాత్రం ఏంలాభం? పొట్టిబడుద్దాయి వెధవలు మీరు వాళ్లమాటలన్నీ లెక్కచెయ్యకుండా ధైర్యంతో వుండి చదువుకోవాలి. దిక్కు మొహం వేసుకుని కూచుంటే ఏమైనట్టు ఇంకోయేడు కష్టపడి చదువుకుంటే మీరుకూడ చక్కగా అందరిలాగ సంపాదించుకుంటారు. ఉద్యోగస్థులవుతారు.

అన్నానికిలెండి... నేనున్నాగా నన్నుచూసి అన్నీ మరిచిపొండి.

సుశీలమాటలు వాళ్లమనసులో కలిగిన బాధనంతా అట్టే తీసేసినట్టున్నాయ్.

అప్పటినించీ ఎంతో ఇదిగా చదువుకుంటున్నారు. స్కూలుఫైనల్లోకి వచ్చారు.

* * *

ఈయేడు మాకు పరీక్షలు తేలిగ్గావున్నాయ్. చాలబాగా వ్రాశాం తప్పకుండా ప్యాసవుతామమ్మా.

అదేగా నాయనా కావాల్సింది. మీరుచదువుకుని ప్రయోజకులైనారంటే అంతకంటె ఇంకేం కావాలి.

రేపు స్కూల్ ఫైనల్ పరీక్షలు తెలుస్తాయిట ఇవ్వాళనే పేపర్లోపడింది.

పదిగంటలకే ఇద్దరూ పరుగు పరుగున బజారునుంచి వస్తున్నారు. అమ్మకి నేను ముందర చెప్పాలంటేనే నేను ముందుచెప్పాలని పంతంగానడిచి వస్తున్నారు.

సుశీల అరుగుమీద నుంచుని చూసింది.

వీధిగుమ్మంలోనుంచే పేపరు చూపించారు.

అమ్మా ఇద్దరమూ ప్యాసయినాం ఒక్కటే మాటగా చెప్పారు.

అమ్మయ్యా... అనుకుంది సుశీల ఎంతో తృప్తిగా.

* * *

అమ్మా నారాయణరావుగారు మద్రాసు వెడుతున్నారట. మమ్మల్నికూడా రమ్మన్నారు.

ఒకరోజున సుశీలతో చెప్పారు.

ఏమన్నా ఉద్యోగం చూపిస్తానన్నారా?... సుశీల యెంతో ఆప్యాయంగా అడిగింది.

అవును మాకు ఆవిషయమే చెబుతున్నారాయన. అందులో మొన్నపరీక్షలు ప్యాసైనప్పటినుంచీ మరీమరీ చెబుతున్నారు.

మీరు స్కూలుఫైనలుకూడ ప్యాసయినారు. ఇంకా మీ కేమిడోకా వుండదు. ఏదోవొక నౌకరీ చూపించుతానని. మేమువ్రాసిన కథలు రెండూ ఆయనకిచదివి వినిపించాం యెంతో సంతోషించాడు. ఎల్లుండే ఆయన రేడియోలో మాట్లాడుతాట్ట. మమ్మల్ని డబ్బుకూడ తెచ్చుగోనక్కరము లేదన్నాడు.

సుశీల కెంతో ముచ్చటైంది. వెళ్ళండి నాయనా చక్కగా బుద్ధిమంతనంగావుంటే, ఎంతమందైనా ఆదరించుతారు. మీరు చదువుకుని పెద్దవాళ్లవుతారనే మీ బాబాయ్ గారు నేనూ యెప్పుడూ అనుకుంటూంటాం.

మీరు చిన్నవాళ్లు యెంతమాత్రం మనోగర్వం కూడదు. అట్టావుంటే నారాయణరావు గారిలాగ అంతా యిదిగా చూస్తారు.

అమ్మా వెడుతున్నాం... బాబాయ్ వెడుతున్నాం.

జాగ్రత్త నాయనా జాగ్రత్త,

నారాయణరావుగారూ మీ చేతిలో పెట్టాం యిద్దరిపిల్లల్నీను.

మరేమీ ఫరవాలేదు పూరికేమాత్రం తిరిగి రాకు. నారాయణరావుగారు యిద్దరి బుజాలమీదా చెయ్యివేసి అన్నాడు.

అమ్మా వెళుతున్నాం.

* * *

ఏనాడు రాత్రివేళ మాదాక్కా వళంతల్లీ అనే కేక వినపడిందో...ఏదో పిల్లలగొంతు అనుకుని జాలిగా పిలిచింది. ఆనాటినుంచీ వాళ్ళిద్దరూ తన దగ్గరే వుంటున్నారు. పెట్టింది తింటున్నారు, ఇచ్చింది కట్టుకుంటున్నారు. కన్నబిడ్డల్లాగ పెరుగుతున్నారు తన ఆశ్రయంలోనే యింతవాళ్లయినారు. ఇంతవరకువుండి తన్నువిడిచి మద్రాసు వెళుతుంటే ఆతల్లిహృదయం అటువైపుకే చూస్తున్నది.

రైలు వెళ్ళిపోయినా సుశీల యింకా అటువైపుకే చూస్తూనుంచుంది.

వాళ్లు ప్రయోజకులైతే......

అదంతా తన అదృష్టం...అనుకుని యింటికి మళ్లిపోయింది.

* * *

నారాయణ రావుగారంటే నేటి కవులలో ఒకరు. నేటి రచయితలలో ఒక రచయిత. వారు ప్రతినెలా రేడియోప్రోగ్రాం వుంటూనే వుంటుంది.

రాత్రే రేడియోప్రోగ్రాం అయిపోయింది. వీళ్లిద్దరినీ చూస్తే ఆయనకి ముచ్చటేస్తోంది. ఏమైనా పైకితీసుకరావాలి అనే పట్టుదలతో ఎవరితోనైనా కలుసుకున్నప్పుడు వీళ్ళనిద్దరినీ పరిచయం చేస్తుంటేవారు.

మొదటినుంచి వీరిపరిస్థితి ఎలావుండేదో వింటే, అందరికీ ఆశ్చర్యం కలిగింది. వీళ్ళనిచూస్తే యెంతో ముచ్చటైంది.

ఇంతవరకు వాళ్ల జీవితమే ఒక కథ. సుశీల తమని ఆదరించిన దగ్గరనుంచీ ఇంతవరకూ జరిగిన కథంతా కళ్లముందర కనపడింది.

అనేకసార్లు సుశీల చెబుతూండగా విన్నారు. అదే మాటిమాటికీ గుర్తువస్తుంది.

కదిలించివేస్తుంది వ్యక్తిని తమకితామే ఆశ్చర్యపోతారు. కన్నతల్లిలాగ సుశీల పెంచిన ఘట్టాలు ఎన్నో ఎన్నో ప్రత్యక్షమయినాయ్. ఆతల్లి వాత్సల్యం తలుచుగొంటే ఒడలు పులకరించినాయ్. ఆతల్లి ప్రేమ పూరిత హృదయాన్ని సమగ్రంగా చిత్రించుగుని కృతార్థులమాదామనుకున్నారు.


ఆతల్లి జాలిగుండె దిక్కులేకల్లాడే తమకి ఆశ్రయాన్నిప్పించింది.

"సమగ్రంగా కథను చిత్రించారు" కథపేరు మాతృప్రేమ.

రచయిలు ఇద్దరుపిల్లలు.

ఈకథ మీరు వ్రాసిందేనా ?

నారాయణరావుగారు ఎంతో ఆశ్చర్యంగా అడిగాడు.



ఈ కథ చెప్పేదెవరో తెలుసా?.....

వారికథని ప్రముఖంగా రేడియోలో చెప్పించాడు.

సుశీల మొగుడు పదిగంటలకి రేడియోముందర కూర్చున్నాడు. కథపేరు మాతృపేమ రచన ఇద్దరు పిల్లలు అని రేడియో అంటుంది. సుశీలను పిలిచాడు ఇద్దరూ వింటున్నారు.

ఈకథ చెప్పేదెవరో తెలుసా? అన్నాడు. సుశీల మొగుడు.

ఆఁ తెలుసు, అవి నాబిడ్డలు అంటూ ఎంతో మురిసిపోయింది.

ఆతల్లి హృదయపూర్వకంగా దీవించిందా బిడ్డల్ని.

ఆదేవారి భావిజీవిత సౌభాగ్యానికి పునాది ఒకరత్నం.

## బాపూజీ

శ్రీ కవల ఫిలిమ్సువారి "బాపూజీ" భారతజాతీయ పునర్నిర్మాణ సమస్యకు సంబంధించిన సాంఘిక కథ. నారాయణరావు, శ్రీరంజని జూనియర్ మరి యితర నటీనటులు పాల్గొంటున్నారు. బాపూజీ ఏ దరిద్ర నారాయణుని ఉద్ధరించడానికి తన జీవితాన్ని అంకితం చేశాడో ఆ సేవాకార్యక్రమాన్ని విపులంగా ఆకర్షవంతంగా చూపడమే చిత్రంయొక్క ఉద్దేశం. చిత్రానికి దర్శకులు కవల ప్రకాశరావుగారు. బొంబాయిలోని యూనివర్సల్ స్టూడియోస్‌లో షూటింగు జరుగుతుంది.


ఆంధ్ర నారీమణులకు రంగురంగుల చీరలు!

ఆంధ్ర జాతీయసోదరులకు జరికండువాలు!! పంచలు!!!

తువాళ్లు!!!!

మావద్ద విరివిగా స్టాకులలో ఎల్లప్పుడు దొరుకును.



ప్రొప్రైటర్
బి. వి. కె. మూర్తి

5, 6, 7, 8, 9 గజాలలో 40, 60, 80 నంబరు నూలులో మాచే స్వంతంగా నేయబడిన చీరలు, వాయల్సు అందమైన డిజైన్లలో కండువాళ్లు, పంచలు, షర్టింగు, బెడ్‌షిట్లు, తువ్వాళ్లు మావద్దదొరకును.

N. B. దూరనగరాలనుంచి వచ్చే ఆర్డర్లకు ప్రత్యేకశ్రద్ధ చూపించబడును. టోకు చిల్లర వ్యాపారస్తులను సంతృప్తిపరచడమే మాఆశయం.

**THE ANDHRA TEXTILES**
(Prop. B. V. Krishnamoorthy)
**Handloom Cloth Manufacturers & Dealers**
**36 A, Mahal 2nd Street, MADURA.**

**ది ఆంధ్రా టెక్స్‌టైల్స్**
చేనేతబట్టల ఉత్పత్తిదార్లు, వర్తకులు.
36-A మహల్ రెండవవీధి, మధుర.